దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 238 | శుక్రవారం 04. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## ఒక్క పోటుతో అంతా కూల్చేశారు

కాంగ్రెస్ అధిష్ఠానం కొండా సురేఖతో పాటు చిన్నారెడ్డిపై కూడా చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. తాజాగా తనను తెలంగాణ ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ పదవి నుంచి తొలగించడంపై జిల్లెల చిన్నారెడ్డి స్పందించారు. పదవిపై తనకెప్పుడూ ఆశలేదని.. పదవి పోయిందని ఎక్కువగా బాధపడాల్సిన అవసరం కూడా తనకు లేదన్నారు. పదవి లేకపోయినా తనకు దక్కాల్సి గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డిని కలవలేదని, కలవాలన్న ప్రయత్నం కూడా చేయలేదని వివరించారు.

పదవి ఇచ్చిన ఆర్డర్లో ఇంత కాలం ఉంటుందని కాలపరిమితి పెట్టలేదని, తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ అని మాత్రమే పేర్కొన్నారని చిన్నారెడ్డి తెలిపారు. ఇందిరాగాంధీ పార్టీ పెట్టినప్పటి నుంచీ తాను కాంగ్రెస్ లో ఉన్నానని, తెలంగాణ మలిదశ ఉద్యమంలోనూ పాల్గొన్నానని గుర్తుచేశారు. వనపర్తి జిల్లా కోసం నిరాహార దీక్ష కూడా చేశానని.. ఎంతో కష్టపడి ఈస్థాయికి వచ్చిన తనను.. ఒక్క పోటుతో అంతా కూల్చేశారని వాపోయారు. భవిష్యత్ కార్యాచరణ గురించి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, దానిపా ఆలోచిస్తానని చిన్నారెడ్డి తెలిపారు. పదవి నుంచి తొలగించడంతో ఆయన పార్టీ మారుతారా ? లేక కాంగ్రెస్ లోనే కొనసాగుతారా? అన్నదానిపై స్పష్టత రావలసి ఉంది.




# తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త రికార్డు!

- తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా తీవ్ర దుమారం
- వివాదాస్పద పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం
- సురేఖను మంత్రి వర్గం నుంచి తక్షణమే తొలగించాలని కోరుతూ లేఖ లోక్ భవన్‌కు లేఖ
- ఈ ప్రతిపాదనపై గవర్నర్ అధికారిక నిర్ణయం తీసుకోవడమే తరువాయిగా మిగిలింది.
- ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు

## హైకమాండ్‌ను సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారు



- మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆరోపణలు
- "నా వివరణ తీసుకోకుండా బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నారు.
- ఉరిశిక్ష పడిన ముద్దాయిని కూడా చివరి కోరిక ఏంటని అడుగుతారు.
- ఏ తప్పు చేయకపోయినా.. ఎందుకు చేస్తున్నామో చెప్పకుండా నన్ను బర్తరఫ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. మంత్రి పదవి నుంచి నన్ను తొలగించే ఉద్దేశం కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదు.
- ఆ విషయం నాకు వంద శాతం తెలుసు. కానీ.. సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు.
- ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారా? నన్ను రాజీనామా చేయమంటారా? అని సీఎం బెదిరించారు.

## మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయండి..

- సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాకు లేఖ
- ఆమెను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి
- రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో ఆమెను తొలగించాలి
- చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి



**తొలి సమయం హైదరాబాద్**

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ఈ మేరకు హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ నుంచి సురేఖను తొలగించేందుకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో సీఎం రేవంత్‌రెడ్డి వర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాకు లేఖ పంపారు. ఆమెను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం కోరారు. రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. సీఎం లేఖపై గవర్నర్ త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు మరోవైపు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న చిన్నారెడ్డి స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని సీఎం రేవంత్ నియమించారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్‌పర్సన్‌గా జి.సుధారాణి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల పరకాల నియోజకవర్గం గీసుకొండలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కించపరిచేలా ఆమె వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీఏసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆమె తన వివరణ పంపారు. కుమార్తె వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. వాటితో తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని కోరారు. మరోవైపు వనపర్తి వ్యవహారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి. వివరణ ఇవ్వాలని ఆయనకూ డీఏసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది.



## అసెంబ్లీలో మీ ఇష్యూ గురించే మాట్లాడతా..

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల తరపున పోరాటం చేస్తామని మాజీ మంత్రి కేటీఆర్ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. కేటీఆర్ నల్గొండ పర్యటనలో ఆయన వద్దకు పాలిటెక్నిక్ విద్యార్థులు వచ్చి జీవో 97 కారణంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయని మీ సమస్యనే ప్రధానంగా తీసుకుంటామని అన్నారు. వాళ్లు పాలిటెక్నిక్ కాలేజీల భూములు ఎత్తుకుపోయేందుకే ఈ నిర్నయం తీసుకున్నారని చెప్పారు.

## అంతు చిక్కని ప్రకృతి విలయం

1127కి చేరిన వరద మృతుల సంఖ్య

4858 మంది కోసం ఇంకా గాలింపు

డీఎన్ఏ టెస్టుల ద్వారా శవాల గుర్తింపు

02



# కొండా సురేఖ మంత్రి పదవికి డెన్...

- ఆ ఇద్దరి పొలిటికల్ ట్రాప్‌లో పడిపోయిన కొండ సురేఖ
- పర్కాల నియోజక వర్గాన్ని కేంద్రంగా కాంగ్రెస్ అధిష్టానం వేసిన ఉచ్చులో పడి మంత్రి పదవికి నీళ్లు తెచ్చుకున్న కొండా సురేఖ..
- విభజించు పాలించే సూత్రానికి పాపం బలవుతున్న బీసీ ప్రజా ప్రతినిధులు..

ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన కొండ సురేఖ సహజ సిద్ధంగానే తన మార్క్ ను ప్రూఫ్ చేసుకునే క్రమంలో తను మాట్లాడుతున్న వాడి వేడి మాటలకు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, జీర్ణించుకోలేక పోతుందా! కాంగ్రెస్ పార్టీలో ఉండే భావ స్వేచ్ఛను సురేఖ ఉపయోగించుకునే క్రమంలో, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ అధిష్టానం ఆమెపై ద్వేషం పెంచుకున్నారా! సీఎం కుటుంబాన్ని, డిప్యూటీ సీఎం బార్యామణి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనయుడి భూ నిర్వాకంపై ఓపెన్ గా మాట్లాడడమే కొండా సురేఖపై బర్డ్ ఆఫ్ వెయిట్ పడిందా అంటే నిజమే అనే సమాధానాలు సర్వత్ర వినపడుతున్నాయి






**తొలి సమయం మహబూబాబాద్ ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 3:**

కొండా సురేఖకు డెన్ పెట్టిందే ఆ ఇద్దరు అని, వారే సీఎం రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సీఎం మాజీ సలహా దారు వేం నరేందర్ రెడ్డి అని గత పది రోజుల నుండి వివిధ ఎలక్ట్రాన్ మీడియా, ప్రింట్ మీడియా సోషల్ మీడియా ద్వారా తెలుస్తోంది.. వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా లోని మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తిరుగులేని రాజకీయ సుస్థిరతను, బలమైన పొలిటికల్ కెరీర్ ను నిర్మాణం చేయడంలో భాగంగానే కొండా కుటుంబాన్ని టార్గెట్ చేశారని, భవిష్యత్తులో వీరి నుండి ధిక్కారం




ఎదురు అవ్వడాన్ని ,పసిగట్టిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి చెవిని మెలిపెట్టి తెలివైన వ్యూహాన్ని పన్నారని ఆరోప ణలు. వినపడుతున్నాయి.

### వ్యూహం పన్నిన విధానం ఇలా ఉంది..

ఎప్పుడో 2029 లో రానున్న ఎన్నికల్లో పరకాల నియోజక వర్గాన్ని కేంద్రంగా కొండా కుటుంబాన్ని రెచ్చగొట్టి, ఆత్మాభిమానాన్ని ప్రశ్నార్థకం చేయడం వలన, వారు స్పందించిన, మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి వినిపించారు, వారి భుజాల పై తుపాకీ పెట్టీ వీళ్ళు కొండా సురేఖను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయించారని తెలుస్తోంది తెలంగాణా రాష్ట్రంలో పాలకులు ఎవరు ఉన్నా.. ముందు బీసీలను కంట్రోల్ పెట్టుకుంటున్నారని , అయితే తెలంగాణ రాష్ట్రంలోనీ బీసీ సమాజానికి, అప్పుడున్న కేసీఆర్ కానీ, సీఎం రేవంత్ రెడ్డి ,ఒక సవాల్ విసిరినట్టుగా, బీసీ సమాజం భావిస్తుందా!బీసీలందరూ కొండా సురేఖ వెంబడి ఉంటారా.. బీసీ ప్రజాప్రతినిధులపట్ల కెసిఆర్, సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల తీసుకున్న వైఖరికి నిరసిస్తూ బీసీ సామాజిక సంఘాలు, బీసీ సమాజం, బీసీ కులసంగాలు ఐక్యంగా ప్రత్యామ్నాయ బీసీ విధానాలు తీసుకుంటారా... అనే టన్నుల ప్రశ్నలు తెలంగాణ బీసీ సమాజం ముందు ఉన్నాయి ...

3పేజీలో..



## సూర్యాపేట టౌన్ ప్లానింగ్ అధికారి నివాసంలో ఏసీబీ సోదాలు

సూర్యాపేట: సూర్యాపేట టౌన్‌ప్లానింగ్ అధికారి సోమయ్య నివాసంలో ఇవాళ ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు, ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూర్యాపేట మానసానగర్, హైదరాబాద్ హయత్‌నగర్‌లోని సోమయ్య నివాసాలతో పాటు సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలోని రికార్డులను కూడా తనిఖీ చేస్తున్నారు.

## ముగ్గురు బీసీ మహిళలకు కీలక పదవులు

మంత్రివర్గం నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా వ్యూహంతో సమాధాన మిచ్చింది. "నేను బీసీ మంత్రిని కాబట్టే నాపై కుట్ర చేసి పదవి నుంచి తప్పించారు' అదే సమయంలో ముగ్గురు బీసీ వర్గానికి చెందిన మహిళా నేతలకు ఉన్నత పదవులు కట్టబెట్టింది. మున్నూరు కాపు అయిన గద్వాల విజయలక్ష్మిని తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా, గౌడ్ సామాజికవర్గానికి చెందిన నేరెళ్ల శారదను తెలం గాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా, పద్మశాలి సామా జికవర్గానికి చెందిన గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవల ెప్మంట్ అథారిటీ ( చైర్ పర్సన్‌గా నియమించింది.బీసీ వర్గానికి చెందిన సురేఖ వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లకుండా కాంగ్రెస్ అధిష్టానం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది.



## జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించాలి

### జడ్జి స్వరూప కాటం.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 03:**
ఇల్లందు, ఈనెల 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు రాజీ పడదగిన కేసులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం సూచించారు. గురువారం ఇల్లందు కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి స్వరూప కాటం మాట్లాడుతూ.. రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలను సమన్వయం చేసి, లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించాలన్నారు. పోలీస్ స్టేషన్లలో కౌన్సెలింగ్ నిర్వహించి అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ రామకృష్ణ, ఎస్‌హెచ్‌వోలు, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శిని స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు.






**తొలిసమయం, ఇల్లందు;సెప్టెంబర్, 03:**
ఇల్లందు, శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని మార్గదర్శిని స్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా తదితర వేషధారణలతో ఆకట్టుకోగా పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి పండుగను విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అనంతరం నిర్వహించిన ఉట్టి వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఊకే శిరీష కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు.



**తొలి సమయం, ములకలపల్లి;సెప్టెంబర్, 03:**
ములకలపల్లి, అత్యాచారానికి గురై హత్యకు గురైన నర్సు ఊకే శిరీష కుటుంబ సభ్యులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కలిసి పరామర్శించారు. చౌటిగూడెంలోని శిరీష స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యేలు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యేలు.. ప్రభుత్వం తరఫున నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోడు భూమిలో ట్రెంచ్ కొట్టకుండా ఉండేందుకు రూ.30 వేలు లంచం డిమాండ్.

### మధ్యవర్తి ద్వారా లంచం తీసుకుంటుండగా

### ఫారెస్ట్ బీట్ అధికారి సహా ఇద్దరిని పట్టుకున్న ఏసీబీ.



**తొలిసమయం, ఆళ్లపల్లి;సెప్టెంబర్, 03:**
పోడు రైతు భూమిలో ట్రెంచ్ కొట్టకుండా ఉండేందుకు రూ.30 వేలు లంచం డిమాండ్ చేసిన అటవీ శాఖ బీట్ అధికారి ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మధ్యవర్తి ద్వారా లంచం తీసుకుంటుండగా బీట్ అధికారి సహా ఇద్దరిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం రామానుజగూడెం గ్రామంలో పోడు రైతు భూమిలో ట్రెంచ్ కొట్టకుండా ఉండేందుకు కాచనపల్లి ఇన్‌చార్జి ఫారెస్ట్ బీట్ అధికారి బానోత్ రవికుమార్ రూ.30 వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ విషయమై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు సమాచారం. బీట్ అధికారి తరఫున మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న సాదిక్ ద్వారా రవికుమార్ ఇంటి వద్ద రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఖమ్మం రేంజ్ ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలోని అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ ఘటనలో బీట్ అధికారి బానోత్ రవికుమార్, మధ్యవర్తి సాదిక్‌ను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ ఏడాది అటవీ శాఖకు సంబంధించి నమోదైన అవినీతి కేసుల్లో ఇది నాలుగో కేసుగా ఏసీబీ అధికారులు పేర్కొన్నట్లు సమాచారం.

# పాత బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోరిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్

**తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 03**
వేల కోట్లు తెచ్చామంటున్నారు.. రూ.2 కోట్లతో ఆధునీకరణ చేయలేరా నెల రోజుల్లో పనులు చేపట్టకపోతే ప్రజా ఆందోళన చేస్తాం అన్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్.నాలుగైదు జిల్లాలకు రాకపోకలకు కీలకంగా ఉన్న పాత బస్టాండ్ అభివృద్ధికి నోచుకోకపోవడంపై అఖిలపక్ష ఐక్యవేదిక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పాత బస్టాండ్‌ను పరిశీలించిన వారు ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ మాట్లాడుతూ .నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు తెచ్చామని చెబుతున్న నాయకులు రూ.2 కోట్లతో పాత బస్టాండ్‌ను ఆధునీకరించలేరా? అని ప్రశ్నించారు. తాగునీరు, మూత్రశాలలు, నిలువ నీడ వంటి కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు దుమ్ము, ధూళిలో, ఎండా వానలో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ అధికారులు ఎవరూ లేక ప్రైవేటు వాహనాలకు పార్కింగ్ సౌకర్యం చేశారు. కనుక రాజకీయాలు, విమర్శలు, ఆరోపణలు పక్కనపెట్టి ప్రజలకు అవసరమైన అభివృద్ధిపై దృష్టి పెట్టండి. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి" అని అన్నారు. పాత బస్టాండ్‌ను వెంటనే ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో పనులు ప్రారంభించకపోతే ప్రజా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక వేదిక అధ్యక్షులు డా"సతీష్ యాదవ్, డి ఎస్ పి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మహారాజ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, రాజనగరం రామస్వామి, మధు, ఎల్లయ్య, సూర్య ప్రకాష్, గంధం రవి, చందు యాదవ్, ఆంజనేయులు, శివకుమార్, శాంతయ్య, ఇ.రవి, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.





# పెద్దమందడి--వనపర్తి రోడ్డు కోసం బీఆర్ఎస్ పాదయాత్ర

**తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 03**
కలెక్టరేట్ ఏఓకి వినతిపత్రం టిఆర్ఎస్ నాయకులు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండల టి వి కేంద్రం నుంచి వనపర్తి పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల యూనిట్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు.ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల ప్రజలు వనపర్తికి రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి అధ్వానంగా ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టరేట్ ఏఓకి వినతిపత్రం ఇచ్చారు.గతంలో ఈ రోడ్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం సుమారు రూ.40 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ముఖ్యమంత్రి, వివిధ శాఖల మంత్రులు పలుమార్లు శంకుస్థాపనలు చేశారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అయితే పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. రోడ్డు పనులు టెక్నికల్ సమస్యల కారణంగా ఆలస్యమయ్యాయని, తాజాగా పనులు ప్రారంభమయ్యాయని ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నప్పటికీ.. గతంలో పలుమార్లు పనులు ప్రారంభించి నిలిపివేసిన నేపథ్యంలో ప్రజలకు నమ్మకం కలగడం లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్



వెంటనే చొరవ తీసుకుని రహదారి పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. పాదయాత్రకు నిరంజన్‌రెడ్డి సంఘీభావం. బీఆర్ఎస్ నేతలు చేపట్టిన పాదయాత్రకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. పాదయాత్రలో కొద్దిదూరం నడిచారు.పెద్దమందడి--వనపర్తి ప్రధాన రహదారి అధ్వానంగా ఉండటంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# మంద కృష్ణ మాదిగ ఆశీస్సులతో దంతాలపల్లిలో నూతన మాదిగ సైన్యం సిద్ధం

- యువనేత సోమారపు సంతోష్‌కుమార్‌కు పట్టాభిషేకం
- విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా నెమ్మది వెంకన్న
- అమరావతి సభకు సన్నద్ధం కావాలని కమిటీల పిలుపు



**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబరు 03**
పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, సంస్థాగత నిర్మాణంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల నూతన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ విద్యార్థి పరిషత్తు కమిటీలు బుధవారం ఘనంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమం దంతాలపల్లిలో స్థానిక నాయకుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల బాధ్యులు కొత్తపల్లి మధు మాదిగ, సోమారపు లింగయ్య మాదిగ అధ్యక్షత వహించగా, సీనియర్ నాయకులు సోమారపు లింగయ్య మాదిగ సమన్వయకర్తగా వ్యవహరించారు. సంస్థను మండలంలో మరింత బలోపేతం చేసే దిశగా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.



నూతనంగా ఎన్నికైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీలో అధ్యక్షుడిగా సోమారపు సంతోష్ కుమార్ మాదిగ, అధికార ప్రతినిధిగా మిడితపల్లి హరీష్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా యాసారపు కమలాకర్ మాదిగ, సోమవారం మహేందర్ మాదిగ ఎన్నికయ్యారు. అలాగే మాదిగ విద్యార్థి పరిషత్తు మండల కమిటీకి అధ్యక్షుడిగా నెమ్మది వెంకన్న మాదిగ, అధికార ప్రతినిధిగా ఇమ్మడి వెంకటేశ్వర్లు మాదిగ ఎన్నికయ్యారు. అనంతరం మండల బాధ్యులు కొత్తపల్లి మధు మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల హక్కుల కోసం, రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మాదిగల అభివృద్ధి, సమాజ చైతన్యం కోసం నూతన కమిటీలు కృషి చేయాలని సూచించారు.అక్టోబరు 7న అమరావతిలో జరగనున్న జాతీయ స్థాయి మండల కమిటీల మహాసభకు దంతాలపల్లి మండలం నుండి నూతన కమిటీ సభ్యులందరూ భారీగా తరలి రావాలని, సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ ద్వారా మాదిగల ఐక్యతను దేశవ్యాప్తంగా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహ బాధ్యులు సోమారపు లింగన్న మాదిగ, విద్యా హక్కుల పోరాట సమితి దర్శనాల వెంకన్న మాదిగ, మహబూబాబాద్ జిల్లా బాధ్యులు జన్ను దినేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, శ్రావణ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్స్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 3:**
శ్రీకృష్ణ జన్మ దినాని పురస్కరించుకొని సెయింట్ జాన్స్ పాఠశాలలో ఫాదర్ శ్రావణ్ కుమార్ అఖిల్ ఆధ్వర్యంలో లిల్లీ సిస్టర్ పర్యవేక్షణలో విద్యార్థిని విద్యార్థులచే శ్రీకృష్ణ అష్టోత్తర నామావళి కార్యక్రమాలు చేపట్టారు. శ్రీకృష్ణుడిగా చంద్రశేఖర్ నాయక్ తోపాటు అష్టోత్తర గోపికలతో విద్యార్థులు అలరించారు.ఈ సందర్భంగా ఫాదర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... వాల్మీకి రామాయణంలో కూడా సెక్యులరిజం... నీతి, న్యాయం, ధర్మం,






ప్రేమ, దయ, జాలి, విశ్వాసం ఉందని అలాగే అన్ని గ్రంథాల సూచికలకంటే.. అన్నింటి మించి మానవత్వం ముఖ్యమని అన్నారు.నాడు శ్రీకృష్ణుడు ధర్మం వైపు ఉంటూ గెలిపించాడు నేడు కూడా ధర్మం గెలవాలని కోరారు. శ్రీకృష్ణుడి కుమారులు "మత్తు జూదం "లో మాయమైపోయారని.యువత మత్తును వీడాలి.. ప్రతి సమస్యకు పరిష్కారం విద్యలోనే ఉందని ఉన్నత విద్య ఉంటే యధావిధిగా యావత దేశం అభివృద్ధి చెందుతుందని ఈ విషయం ప్రతి విద్యార్థిని, విద్యార్థులు అలాగే వారి తల్లిదండ్రులు ఆలోచించి పిల్లలను సక్రమ మార్గంలో పెట్టాలని సూచించారు.ఒక ఉపాధ్యాయుడిగా పిల్లలకు భవిష్యత్తు బంగారు బాట వేయడంలో మా పాత్ర పరిపూర్ణంగా పోషిస్తూ ధర్మం వైపు, దేశభక్తి వైపు తీసుకువెళ్తామని శ్రావణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మురళి, దేవ్,నరేష్, షో రెడ్డి, అరుణ్ కుమార్, ఐలయ్య, ఎల్బి నాయక్, వేణుగోపాల్,మహేష్, రమేష్,రోజా, షాహిని,చైతన్య,శ్వేత యామిని, బస్సు డ్రైవర్ ఉపేందర్,హరీష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ మంత్రి పదవికి డెన్...

**బీసీ సమాజం నుండి తిరుగుబాటు రాకుండా,**
**కొండా సురేఖ స్థానంలో..**

బి సి మహిళలు గుండు సుధారాణి, నేరెళ్ల శారద, గద్వాల విజయలక్ష్మి లకు బంపర్ ఆఫర్ ఇచ్చారు.. గుండు సుధారాణి పద్మశాలి సామాజిక వర్గానికి చెందింది, మున్నూరు కాపు మహిళను కూడా ప్రవేశం చేపించి, చాలా తెలివైన వ్యూహాత్మక అడుగులో భాగంగా.. ముల్లును ముల్లుతోనే తీయాలి అనే సూత్రాన్ని అవలంబించాలి, బీసీలను విభజించి పాలించవచ్చును అనే నమ్మకం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం లో బలంగా ఉన్నది.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పరిపాలనలో రాష్ట్ర అధిష్టానం స్వభావానికి, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానానికి స్వభావరీత్యా సారూప్యత ఉన్నది అనడానికి కింది నిర్ణయాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.. 2015లో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ డాక్టర్ టి రాజయ్య ను ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ను మంత్రి పదవుల నుండి బర్తరఫ్ చేశారు.. ప్రస్తుతం కొండా సురేఖ ను బలిచేస్తూ బర్తరఫ్ చేశారని తెలంగాణ బీసీ సమాజం నుండి బలమైన విమర్శలు వినపడుతున్నాయి.. అయితే వారిద్దరిని బర్త్ అఫ్ చేసినప్పుడు, కెసిఆర్ కు బీసీ సమాజం నుండి పెద్దగా వ్యతిరేకత ఒచ్చింది అనే ఆధారాలు లేవు కానీ కెసిఆర్ పెద్ద నియంత, అహంకారి, భయంకరమైన ఫ్యూడల్ మనస్తత్వం ఉన్న సంకుచితత్వవాదిగా, అపవాదు మూట కట్టుకున్నారు.. ఆయన మాటకారితనం అతన్ని నెట్టుకొచ్చింది, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే పని పనిచేస్తున్నారు అందులో భాగంగానే రాజకీయ చైతన్యం ఉన్న బీసీ మంత్రి కొండా సురేఖను భళి పశువును చేశారు అనే విమర్శలు వినపడుతున్నాయి

బీసీ సమాజం, బీసీ ప్రజా ప్రతినిధులు బీసీ అస్తిత్వ జెండా ఎగిరేస్తారా.. లేక ప్రభుత్వం ఇచ్చిన సీదా సాదా అవకాశాలతో సరిపుచ్చుకుంటారా...

# బెంచ్ ప్రెస్ పోటీలలో దుర్గా జిమ్‌కు ఫస్ట్ ప్లేస్.





**తొలిసమయం, ఇల్లందు;సెప్టెంబర్, 03:**

పాల్వంచ పట్టణంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి మెన్స్, ఉమెన్స్, మాస్టర్స్ బెంచ్ ప్రెస్ పోటీలలో ఇల్లందు దుర్గా గోల్డెన్ జిమ్‌కు చెందిన బొళ్ళం రజిత సీనియర్ 76 కేజీల కేటగిరీలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆమెకు నిర్వాహకులు 'యునిటీ గోల్డ్' జిమ్ పాల్వంచ వారు సర్టిఫికెట్‌తో పాటు మెమెంటో అందజేశారు. ఈ పోటీలలో మొదటి స్థానం సంపాదించిన క్రీడాకారిణి బొళ్ళం రజిత సింగరేణి ఎస్ అండ్ పిసి విభాగంలో పనిచేస్తోంది. విజేతగా నిలిచిన ఆమెను ఎస్ అండ్ పిసి అధికారులతో పాటు సిబ్బంది, పట్టణ ప్రముఖులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు అభినందించారు.

# శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో గోకులాష్టమి వేడుకలు



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 3:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి (గోకులాష్టమి) వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా మరియు గోపికల వేషధారణలతో పాఠశాలకు విచ్చేసి అందరినీ ఆకట్టుకున్నారు.చిన్నారుల సాంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో సంప్రదాయ ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ, శ్రీకృష్ణ జన్మాష్టమి భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్ర పర్వదినమని, శ్రీకృష్ణుని బోధనలు సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.విద్యార్థులు ధర్మం, నైతిక విలువలు,కర్తవ్యనిర్వహణ వంటి అంశాలను శ్రీకృష్ణుని జీవిత చరిత్ర నుంచి నేర్చుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, భక్తి గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దంతాలపల్లి లో దళిత నేత పట్ల అవమానకర చర్య - దళిత సంఘాల ఆగ్రహం

**అంబేద్కర్ యువజన సంఘం, మాదిగ పోరాట సమితి, విద్యా హక్కుల పోరాట సమితి**

**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 03**

దంతాలపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అతికించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాన్ని వర్ధంతి సందర్భంగా అభిమానులు కార్యక్రమం ముగించిన తర్వాత, దళిత సామాజిక వర్గానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు దర్శనాల శ్రావణ్ ఉద్దేశపూర్వకంగా తీసి పక్కకు పెట్టాడని ఆరోపిస్తూ కొందరు అగ్రకుల వర్గాలకు చెందిన వ్యక్తులు అవమానకరంగా ప్రవర్తించారని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు.

ఇంటి వద్ద ఉన్న శ్రావణ్ ను కొందరు బలవంతంగా అంబేద్కర్ సెంటర్ వద్దకు తీసుకువచ్చి, మరలా చిత్రపటాన్ని కట్టించి దుర్భాషలాడుతూ పుష్పాలంకరణ బలవంతంగా చేయించారని బాధితులు తెలిపారు. కావాలనే దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని అవమానపరిచారని, ఇది దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్య అని వారు మండిపడ్డారు. ఈ ఘటనపై అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్ స్పందిస్తూ



దళితులపై జరుగుతున్న దాడులు, అవమానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ అందరివాడని, ఆయన విగ్రహానికి ఎలాంటి రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు కట్టినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఇక నుండి దళితులపై ఎలాంటి దాడులు జరిగినా, అవమానపరిచినా ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.దళితులకు జరుగుతున్న అవమానాలకు, ఆత్మగౌరవాన్ని, ఉనికిని చులకనగా చిత్రీకరించి అవహేళన చేసిన వారిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. గ్రామంలో ఇలాంటి వివక్ష పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ దళిత సంఘాల నాయకులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు సోమారపు లింగయ్య మాదిగ, కొత్తపల్లి మధు, దంతాలపల్లి నూతన అధ్యక్షులు సోమారపు సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి మిడతపల్లి హరీష్, విద్యా హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు దర్శనాల వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం దంతాలపల్లి మండల అధ్యక్షులు సోమారపు భార్గవ్ రామ్, ఉపాధ్యక్షులు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోళా శంకరుడు మా బలరాముడు

- **పేదల పెన్నిధి ఎంపీ పోరిక బలరాం నాయక్**
- **3వ వార్డు కౌన్సిలర్ దారావత్ కిషోర్ నాయక్**

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 3:**

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కొండంత అండగా నిలిచారన్నారు కేసముద్రం మున్సిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్ ధారావత్ కిషోర్ నాయక్.కేసముద్రం మున్సిపాలిటీ ధనసరి గ్రామానికి చెందిన నలబాల శ్రీనివాస్ కు ఎల్ ఓ సి అందిస్తూ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.మెరుగైన చికిత్స కోసం ఆయన హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరారు.అయితే, వైద్య ఖర్చులు భరించే స్తోమత లేకపోవడంతో, నిమ్స్ ఆస్పత్రిలో ఎల్‌ఓసి ద్వారా ఉచిత వైద్యం అందేలా చూడాలని బాధిత కుటుంబ సభ్యులు స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ దారావత్ కిషోర్ నాయక్ ని



ఆశ్రయించారు.బాధితుల పరిస్థితిని చూసి చలించిపోయిన కౌన్సిలర్ దారావత్ కిషోర్ నాయక్ వెంటనే ఈ విషయాన్ని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ దృష్టికి తీసుకెళ్లారు.విషయం తెలుసుకున్న వెంటనే ఎంపీ మానవత్వంతో స్పందించారు. క్షణం కూడా ఆలస్యం చేయకుండా నిమ్స్ ఆస్పత్రి అధికారులతో మాట్లాడి,బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2,50000 (రెండు లక్షల యాభై వేల రూపాయల) ఎల్‌ఓసి మంజూరు చేయించారు.అంతేకాకుండా, శ్రీనివాస్ కి దగ్గరుండి మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.నిరుపేద కుటుంబాల కష్టాల్లో పాలుపంచుకుంటూ, ఆపదలో ఉన్నామంటూ వచ్చిన వారికి కాదనకుండా సాయం చేసే మనసున్న నేత మన ఎంపీ బలరాం నాయక్ అని కొనియాడారు.ఆయన నిఖార్సయిన "భోళా శంకరుడు.. పేదల పెన్నిధి" అని, ఆయన చొరవతోనే ఈరోజు ఒక పేద కుటుంబానికి ఇంత పెద్ద ఆర్థిక సాయం, వైద్యం అందుతున్నాయని కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీ ఉదారత్వానికి బాధిత కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ సురేష్,వేం అజిత్ రెడ్డి,పట్ల శ్రీను,రేసు వెంకటేశ్వర్లు,రేసు జనార్ధన్ తదితరులు ఉన్నారు

# ఘనంగా జీజేసీ శ్రీరంగాపూర్‌లో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

**తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్. 3**

శ్రీరంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించారు. కొత్తగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు సాదర స్వాగతం పలుకుతూ, వారిలో ఆత్మవిశ్వాసం, స్నేహభావం, కళాశాల పట్ల అనుబంధాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఈజే మోసెస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (ఐ×జూా) నరేంద్ర కుమార్, మండల విద్యాశాఖ అధికారి (MEO) హనుమంతు, జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జ్యోతి, జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేష్ తదితరులు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో విద్యకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. విద్య అనేది కేవలం ఉద్యోగాన్ని పొందడానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, మంచి ఆలోచనా విధానానికి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ప్రధాన సాధనమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, దానిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలు, వైఫల్యాలు, సవాళ్లకు భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని వారు విద్యార్థులకు







పిలుపునిచ్చారు. విజయానికి సులభమైన మార్గం ఉండదని, క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, ఆత్మవిశ్వాసంతో నిరంతరం శ్రమించినప్పుడే లక్ష్యాలను సాధించగలమని తెలిపారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, దానిని సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సూచనలను గౌరవిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఈజే మోసెస్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థులు కళాశాల వాతావరణానికి త్వరగా అలవాటు పడుతూ, విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. రెండవ సంవత్సరం విద్యార్థులు తమ జూనియర్లకు ఆత్మీయ స్వాగతం పలికి ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పడం ద్వారా కళాశాలలో ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.

కార్యక్రమం అనంతరం మధ్యాహ్న భోజనం నిర్వహించారు. భోజన విరామం తర్వాత విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు మరియు వినోద కార్యక్రమాలు నిర్వహించి ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు తమ సీనియర్ల ఆత్మీయ స్వాగతానికి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు, సీనియర్లు--జూనియర్ల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేసింది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్య, ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణే పునాదులని చాటుతూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మైదానంలో మోగిన క్రీడా బేరి - దంతాలపల్లిలో 70వ క్రీడా ఉత్సవాలు ఘన ప్రారంభం

- **జిల్లా బరిలోకి దూసుకెళ్లేందుకు యువ క్రీడాకారులు సిద్ధం**
- **మండల స్థాయి క్రీడా ఎంపికలు - తొర్రూర్ జోనల్ కు ఎంపిక**
- **చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి విద్యార్థులకు**

**గ్రామ సర్పంచ్, విద్యాశాఖ అధికారి పిలుపు**

**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 03:**

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం 70వ ఎస్జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అండర్ 14, అండర్ 17 విభాగాల బాల బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడాంశాలలో ఈ ఎంపికలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు పల్లా వేణుమాధవ్ రెడ్డి వ్యవహరించగా, ముఖ్య అతిథులుగా సర్పంచ్ పొన్నోటి బాలాజీ, ఉప సర్పంచ్ దాసరి వెంకన్న పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి, ఎస్జీఎఫ్ఐ మండల కన్వీనర్ శ్రీదేవి, జిల్లా జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ సురేందర్ గుప్తా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అంకం లావణ్య సతీష్, మండల ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి ఎనగండ్ల నాగిరెడ్డి పాల్గొన్నారు.మండలంలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. సీనియర్ పిడి గీత, వ్యాయామ ఉపాధ్యాయులు సాయికుమార్, కొమురయ్య, రాజు, అనిల్, కృష్ణ, రాంబాబు ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేశారు.మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 9, 10 తేదీలలో తొర్రూర్ మండలంలోని



తెలంగాణ మోడల్ స్కూల్ గుర్తూరులో జరిగే తొర్రూర్ జోనల్ స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్ లో పాల్గొంటారు. అక్కడ ఎంపికైన వారు మహబూబాబాద్ జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం పొందుతారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలాజీ మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, ఐకమత్యం, క్రీడా స్ఫూర్తి వంటి విలువలను నేర్చుకోవచ్చని అన్నారు. చదువు జ్ఞానాన్ని ఇస్తే క్రీడలు ఆ జ్ఞానాన్ని జీవితంలో ఎలా ఉపయోగించాలో ధైర్యాన్ని ఇస్తాయని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాలను చేరుకోవడానికి ఆయురారోగ్యాలు అవసరమని, క్రీడల ద్వారా శరీరం దృఢంగా తయారవుతుందని, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, ఓర్పు, టీం వర్క్ పెంపొందుతాయని అన్నారు. ఈ క్రీడల ద్వారా రాష్ట్ర స్థాయిలో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## దొనకొండ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 03;**
దంతాలపల్లి మండలంలోని దొనకొండ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ టీచర్ ఆవుల మంజుల మరియు హెల్పర్ పంతం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు కృష్ణుడు, గోపిక వేషధారణలతో శ్రీకృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషాలలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఇంటి నంబర్ల కోసం తహసీల్దార్‌ను కలిసిన రజక కాలనీ ప్రజలు




**తొలిసమయం, చుంచుపల్లి, సెప్టెంబర్ 3 :**
రామాంజనేయ కాలనీ పంచాయతీ పరిధిలోని 137/1 సర్వే నంబర్ లోని రజక కాలనీలో నివసిస్తున్న తమ ఇళ్లకు ఇంటి నంబర్లు కేటాయించాలని కోరుతూ కాలనీ ప్రజలు గురువారం తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో చాలా కాలంగా నివసిస్తున్నప్పటికీ ఇళ్లకు ఇంటి నంబర్లు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు, ఇతర అధికారిక సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటి నంబర్లు కేటాయించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు కాలనీ ప్రజలు తెలిపారు.

# రజనీ అభిమానులకు పండగ

## అక్టోబర్ 15న జైలర్-2 విడుదల







సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ వి షయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది.ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజినీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.

# కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్


కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.





# ఓటీటీలోకి పళ్ల బురుసు

సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం పళ్ళబురుసు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ఇప్పుడీ సినిమా నెలరోజుల్లోపే సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ కథగా రూపొందింది. కథేంటంటే..: తెలంగాణలోని ఓ పల్లెటూరిలో ఉండే ఒంటరి వృద్ధుడు శంభు (సుధాకర్ రెడ్డి). పంటినొప్పితో ఆస్పత్రికి వెళ్లగా.. డాక్టర్ చికిత్స చేసి, కొన్ని మందులు రాసిస్తుంది. అలాగే పళ్ళు నొప్పి రాకుండా ఉండేందుకు వేపపుల్లతో కాకుండా టూత్ బ్రష్ వాడాలని చెబుతుంది. దీంతో ఆ పళ్ళ బురుసు (టూత్ బ్రష్) కొనిమ్మని తన కొడుకు తిరుపతి (మురళీధర్ గౌడ్)ని అడుగుతాడు. కానీ, ఆ కొడుకు వ్యక్తిగత సమస్యల్లో పడి తన తండ్రి మాటని నిర్లక్ష్యం చేస్తాడు. అది శంభుకి కోపాన్ని తెప్పిస్తుంది. సరిగ్గా అదే సమయంలో అతని కొడుకు తనని ఆహ్వానించకుండా మనవరాలి పెళ్లి జరిపించడంతో అవమాన భారంతో రగిలిపోతాడు. దీంతో పళ్ళ బురుసు కొనివ్వలేదన్న సాకుతో కొడుకుపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతాడు శంభు. ఇక అక్కడి నుంచి ఆ వివాదం జిల్లా కోర్టుకు చేరుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనేది కథ.



# సంకల్ప సాధకుడు పవన్

## తమ్ముడికి అన్న చిరు బర్త్‌డే విషెస్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఆయనకు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్‌ను 'సంకల్ప సాధకుడు' అంటూ సంబోధిస్తూ చిరంజీవి రాసిన భావోద్వేగ లేఖ నెట్టింట ప్రస్తుతం వైరల్‌గా మారింది. తమ్ముడు పవన్‌లో చిన్నప్పటి నుంచే నిబద్ధత, ప్రజలకు మంచి చేయాలనే తపన తాను చూస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. కుటుంబంపై ఎంత ప్రేమ చూపిస్తారో, తనను నమ్మిన ప్రజల పట్ల కూడా పవన్ అంతే వాత్సల్యం చూపుతారని కొనియాడారు. ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ కోసం పవన్ అంకితభావంతో పనిచేస్తున్న తీరు తనలో ఎంతో గర్వాన్ని కలిగిస్తోందని చిరు తెలిపారు. పిఠాపురం ప్రజలకు ఒక ప్రజాప్రతినిధిలా కాకుండా కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, ప్రజలందరూ మెచ్చే నాయకుడిగా తన లక్ష్యాలను సాధించాలని శ్రీ ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ 'ఇట్లు మీ అన్నయ్య చిరంజీవి' అంటూ ఆప్యాయంగా బర్త్‌డే విషెస్ అందజేశారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...